# DEPARTMENT OF COMPUTER SCIENCE and ENGINEERING

## A.Y:2018-19

# AP CODE CHAMPIONSHIP

---

**NEWS ON EENADU PAPER *(12-MARCH-2019)***

ఈనాడు
epaper.eenadu.net

## విద్యార్థుల ప్రతిభ



**విద్యార్థులకు నగదు బహుమతి అందిస్తున్న జేఏ చౌదరి**

**చిట్టినగర్, న్యూస్‌టుడే:** పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జునరావు ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు ఏపీ కోడింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలో ప్రతిభ చాటి రూ. 40 వేల నగదు అవార్డు సొంతం చేసుకున్నారని ఆ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ రావూరి వెంకట సుబ్బారావు అన్నారు. ఇటీవల కానూరులో నిర్వహించిన పోటీలో 'హ్యాకర్ ర్యాంక్' అనే వెబ్‌సైట్ ద్వారా సమస్యలకు సమాధానాలు కనుగొనే విధంగా కార్యక్రమం నిర్వహించినట్లు పేర్కొన్నారు. జిల్లా స్థాయిలో తమ కళాశాల విద్యార్థులు పి. జగదీశ్వర్‌వరప్రసాద్, ఎన్. లీలాపవన్‌కుమార్ ప్రతిభ చూపి తృతీయ స్థానంలో నిలిచారని వివరించారు. వారు ఆంధ్రప్రదేశ్ ఐటీ ఎడ్వయిజర్ జేఏ చౌదరి చేతుల మీదుగా నగదు అందుకున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆ ఇద్దరు విద్యార్థులను కళాశాల యాజమాన్యం కళాశాలలో సోమవారం అభినందించింది. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

Date : 12/03/2019 EditionName : ANDHRA PRADESH ( AMARAVATI, VIJAYAWADA WEST ) PageNo : Page 01

**NEWS ON ANDHRA JYOTHI PAPER *(12-MARCH-2019)***

# ఏపీ కోడ్ చాంపియన్‌షిప్‌లో పీఎస్ఆర్‌సీఎంఆర్ ప్రతిభ

వన్‌టౌన్, మార్చి 11: కొత్తపేటలోని పొట్టిశ్రీరాములు చలవాది మల్లిఖార్జునరావు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల విద్యార్థులు ఏపీకోడ్ చాంపియన్‌షిప్ పోటీల్లో ప్రతిభ కనబరచారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.నాగేశ్వరరావు తెలిపారు. కానూరు వీఆర్ సిద్ధార్థ కళాశాలలో ఆదివారం ఏపీకోడ్ చాంపియన్‌షిప్ పోటీలు నిర్వహించారు. కళాశాల తృతీయ సంవత్సరం కంప్యూటర్ సైన్స్ విద్యార్థులు పి.జగదీశ్వర వరప్రసాద్, ఎన్.లీలా పవన్‌కుమార్ కృష్ణాజిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచారని ఆయన తెలిపారు. రాష్ట్రస్థాయిలో నిర్వహించిన పోటీల్లోనూ కళాశాల విద్యార్థులు ద్వితీయ స్థానంలో నిలిచారన్నారు. విజేతలకు రాష్ట్ర ఐటీ అడ్వయిజర్ జె.ఎ.చౌదరి రూ.40,000ల చెక్కును అందజేశారన్నారు. విద్యార్థులను కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ రావూరి వెంకట సుబ్బారావు, ఇతర సభ్యులు అభినందించారని ప్రిన్సిపాల్ డాక్టర్ కె.నాగేశ్వరరావు తెలిపారు.



జేఏ చౌదరి నుంచి నగదు బహుమతి అందుకుంటున్న పీఎస్ఆర్‌సీఎంఆర్ కళాశాల విద్యార్థులు

ఆంధ్రజ్యోతి
Tue, 12 March 2019
https://epaper.andhrajyothy.com/c/37517292

**NEWS ON ANDHRA PRABHA PAPER (12-MARCH-2019)**

# ఏపీ కోడ్ చాంపియన్ షిప్‌లో సీఎంఆర్ కాలేజీ విద్యార్థుల ప్రతిభ



వన్‌టౌన్, మార్చి 11 (ప్రభన్యూస్): పాతబస్తీలోని పొట్టి శ్రీరాములు చలవాది మల్లిఖార్జునరావు ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల విద్యార్థులు ప్రతిష్టాత్మకమైన ఎ. పి కోడ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో రూ. 40వేలు నగదు రివార్డును సొంతం చేసుకున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే. నాగేశ్వరరావు తెలిపారు. ప్రతి జిల్లానుంచి ఐదు టీంలు ఇందులో పాల్గొనే అవకాశం ఉందని, మొత్తంగా రాష్ట్ర వ్యాప్తంగా 65 టీంలు పాల్గొన్నాయని తెలిపారు. ప్రతి టీంలోను ఇద్దరేసి విద్యా ర్థులు పాల్గొని విడతల వారీగా నిర్వ హించే పోటీల్లో పలు ప్రశ్నలకు చాకచ క్యంగా సమాధానం చెప్పాల్సి ఉంద న్నారు. కాగా తమ కళాశాలలోని కంప్యూటర్ సైన్స్ విభాగానికి చెందిన విద్యార్థులు పి. జగదీశ్వర్ వరప్రసాద్, ఎస్, లీలా పవన్ కుమార్‌లు కృష్ణా జిల్లాలో ప్రధమ స్థానంలో నిలిచినట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ద్వితీయ స్దానంలో నిలిచినట్లు ఆయన తెలిపారు. గెలుపొందిన విద్యార్థులకు సిబిఐ మాజీ డైరక్టర్ జేడి. లక్ష్మీనారాయణ చేతుల మీదగా నగదు బహుమతి పొందినట్లు ఆయన పేర్కొన్నారు. విజేతలను కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ రావూరి వెంకట సుబ్బారావు, కమిటీ సభ్యులు, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి డాక్టర్ పతంజలి శాస్త్రి, సిబ్బంది, విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించినట్లు తెలిపారు.

విజయవాడ ఆంధ్రప్రభ Tue, 12 March 2019
https://epaper.prabhanews.com/c/37517489